క్లుప్తంగా

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం


అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ బూర

యాచారం: ఇందిరమ్మ ఇల్లు రాదనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న దొడ్డి అశోక్ కుటుంబాన్ని ఆదుకుంటామని బీజేపీ నాయకుడు, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ హామీ ఇచ్చారు. సోమవారం చింతపట్ల గ్రామంలో అశోక్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఇదే గ్రామంలో ప్రమాదంలో గాయపడిన సిద్దగోని అంజయ్యను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. నందివనపర్తిలో తండ్రిని కోల్పోయిన పూజారి రాఘవేంద్రశర్మను పరామర్శించారు. బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్ నాయక్, మాజీ అధ్యక్షుడు రవీందర్, నాయకులు మధుకర్‌రెడ్డి, జంగయ్యగౌడ్ ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

- నేటి నుంచి 24 వరకు భూభారతి సదస్సులు
- తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్: భూ సమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండల పరిధి గ్రామాల్లో భూభారతి సదస్సులు నిర్వహించనున్నామని తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి సోమవారం తెలిపారు. గ్రామాల్లోని పంచాయతీ, వార్డు కార్యాలయాల వద్ద ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కార్యక్రమం ఉంటుందని, భూ సమస్యలు ఉన్న రైతులు.. ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

ఏ రోజు.. ఏ గ్రామంలో..

3న అబ్దుల్లాపూర్‌మెట్, 4న బండరావిరాల, అక్బర్ జా, చిన్నరావిరాల. 5న తట్టిఅన్నారం, తట్టిఖానా, మర్రిపల్లి. 6న కుంట్లూర్, హత్తిగూడ. 9న పసుమాముల, పోచంపల్లి వాడ, తారమతిపేట. 10న బాచారం, దయారా, గౌరెల్లి. 11న కవాడిపల్లి, బలిజ గూడ. 12న కుత్బుల్లాపూర్, తిమ్మాయిగూడ. 13న తుర్కయాంజాల్, మన్నెగూడ, రాగన్న గూడ. 16న అనాజ్‌పూర్, ఉమర్‌ఖాన్‌దాయర. 18న తొర్రూర్, మునగనూర్. 19న లష్కర్‌గూడ, సాగర్‌పంపు, ఇనాంగూడ. 20న మజీద్‌పూర్, గుంతపల్లి. 21న కొహెడా, గండిచెరువు. 23న బాటసింగారం, పిగ్లీపూర్. 24 పెద్ద అంబర్‌పేట, ఇంజాపూర్.

దరఖాస్తుల ఆహ్వానం

మాడ్గుల: కస్తూర్బా విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్‌మీడియట్ తరగతులు ప్రారంభం కానున్నాయని ఎస్‌ఓ రేఖ సోమవారం తెలిపారు. నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని చెప్పారు. నిరుపేద బాలికలకు ప్రాధన్యత ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు

కందుకూరు: మండల పరిధి దాసర్లపల్లిలో ఆ గ్రామానికి చెందిన కుర్నమోని జయేందర్ ముదిరాజ్ సొంత నిధులతో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి దేవాలయంలో సోమవారం ఆ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రకాష్ అమ్మవారికి తులం బంగారంతో ముక్కుపుడక, మండల అధ్యక్షుడు పి.పాండు కిలో వెండితో కిరీటం చేయించారని నిర్వాహకులు తెలిపారు. పూజల్లో మత్స్యకార్మిక ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ సి.వెంకటేశ్, సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఎ.బాబురావు, కె.దశరథ, సుదర్శన్, పి.అశోక్, నాయకులు రాంచంద్రి, జంగయ్య, కృష్ణయ్య, నర్సింహ, అంజయ్య, రాములు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కందుకూరు: అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంపు ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా సోమవారం మండల పరిధిలోని నేదునూరులో టీచర్లు, ఆయాలు కాంగ్రెస్ నాయకులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు జాతీయ జెండా ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్లు భారతమ్మ, సుమతి, యశోధ, అనిత, ఆశవర్కర్లు ముంతాజ్, సుజాత, జయసుధ, సురేష్, మాజీ ఉప సర్పంచ్ జి.ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల కో–ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్‌బేగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుష్ప, పీఏసీఎస్ డైరెక్టర్ పాండురంగారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలయ్య, సంజీవరెడ్డి, మంజుల బాబు, చెన్నకేశవస్వామి, ఆలయ చైర్మన్ రూప్‌చందర్, నాయకులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం: కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా అదనపు న్యాయమూర్తి ప్రదీప్ నాయక్ తదితరులు


ఇబ్రహీంపట్నం: అమరవీరుల స్థూపానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు


కడ్తాల్: జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆవిర్భావ సంబురం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు అంబరాన్నంటాయి. అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజాసంఘాల నేతలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాణ అంబేడ్కర్, ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అమరవీరుల చిత్రపటాలు, స్థూపాల వద్ద పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాల పోరాటం, ఉద్యమకారుల ప్రాణత్యాగంతోనే తెలంగాణ కల నెరవేరిందని పేర్కొన్నారు. –సాక్షి, నెట్‌వర్క్


యాచారం: నక్కర్తమేడిపల్లి గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ ప్రాంగణంలో సీఐ కృష్ణంరాజు, సిబ్బంది


కడ్తాల్: పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ గంగాధర్, పోలీసు సిబ్బంది


ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ బాలకృష్ణ తదితరులు


ఆమనగల్లులో.. మార్కెట్ చైర్‌పర్సన్ యాటగీత


ఆమనగల్లులో.. సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్


కడ్తాల్: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుజాత తదితరులు


మాడ్గుల: బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో..


తుర్కయంజాల్‌లో.. డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తదితరులు


యాచారం: తహసిల్ కార్యాలయంలో.. తహసీల్దార్ అయ్యప్ప తదితరులు

నేటి నుంచి భూభారతి

ఆమనగల్లు: భూ సమస్యల పరిష్కారం కోసం నేటి నుంచి ఆమనగల్లు మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ లలిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 3వ తేదీన రాంనుంతల, 4న కోనాపూర్, 5న విఠాయిపల్లి, 7న చెన్నంపల్లి, 9,10 తేదీల్లో ఆమనగల్లు, 11న సింగంపల్లి, 12న పోలెపల్లి, 13న శెట్టిపల్లి, 16న ఆకుతోటపల్లి గ్రామాలలో సదస్సులు జరగనున్నాయని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన నిరుపేద ముసిలి నర్సింహ ఇంటి నిర్మాణానికి సోమవారం గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు చేయూతనందించారు. ఉప్పల ట్రస్ట్ రూ.10 వేలు, గంప ట్రస్ట్ రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, జంగయ్య, యాదయ్య, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వరి విత్తనాల పంపిణీ

కందుకూరు: మహేశ్వరం మార్కెట్ కమిటీ ప్రాంగణంలో సోమవారం రైతులకు విత్తన సంచులు అందజేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వర్సిటీ పంపిణీ చేసిన కేఎన్ఎం– 1678 రకం పది కిలోల వరి విత్తనాల సంచులను ఏడీఏ సుధారాణి ఆధ్వర్యంలో.. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్యలు రైతులకు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఓ నాగమణి, ఏఈఓ అఫ్సియా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సోనియాతోనే తెలంగాణ కల సాకారం

ఆమనగల్లు: కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ కల సాకారం అయిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలంతా సోనియా గాంధీకి రుణపడి ఉండాలన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారి రాజీవ్ కూడలిలో సోనియా చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ యాట గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ కేశవులు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, చెంచు యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మండ్లి రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జగన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు జగన్, ఖాదర్, ఫరీద్, మహేశ్, రామకృష్ణ, మైసయ్య, నాజర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు


మాడ్గుల: ఇర్విన్ గ్రామంలో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు


కడ్తాల్: నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

- కాంగ్రెస్ నాయకులు
- పలు ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

మాడ్గుల: అర్హులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సూదిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మండల పరిధి ఇర్విన్ గ్రామంలో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. అర్హులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ఇళ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోకవర్గ అధ్యక్షుడు దళపతి గౌడ్, నాయకులు శివ, శంకర్, యాదయ్య, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

కడ్తాల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికీ కాంగ్రెస్ సర్కార్ ఇళ్లు నిర్మించి ఇస్తుందని అధికార పార్టీ నాయకులు అన్నారు. సోమవారం మండల పరిధి ఎక్వాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ఆ పార్టీ నాయకుడు కరుణాకర్‌గౌడ్.. స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామంలో 18 మందికి ఇళ్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి తిరుమలేశ్, నాయకులు సుమన్, బాలరాజు, అజీజ్, రమేశ్ నాయక్, శంకర్, జంగయ్య, అంజి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.


ఆమనగల్లు: చంద్రాయణపల్లి తండాలో..

అందరికీ న్యాయం

ఆమనగల్లు: ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తుందని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధి చంద్రాయణపల్లి తండాలో సోమవారం ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. నాయకులు రాగ్యానాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు. తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం.. ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. భిక్షపతి, రవి, కృష్ణయ్య, జంగయ్య, లక్ష్మయ్య, దేవేందర్, శ్రీను, యాదయ్య, గ్రామ కార్యదర్శి ఆశిశ్‌రెడ్డి ఉన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

ఆమనగల్లు: ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందని శ్రీ రామదూత ఆశ్రమం వ్యవస్థాపకుడు శివానంద స్వామి అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని ఆశ్రమంలో సోమవారం విష్ణు సహస్రనామ మహాయజ్ఞం, శ్రీ నిత్య శుద్ధానందగిరి స్వామి చతుర్థ పుణ్య ఆరాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శివానందస్వామి, రేవల్లి రాజుశర్మల ఆధ్వర్యంలో సుప్రభాతం, జ్యోతి ప్రజ్వలన, ప్రత్యేక పూజలు, భగవద్గీత పారాయణం, విష్ణు సహస్రనామ మహాయజ్ఞం జరిపించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. లోక కల్యాణం కోసం దైవ కార్యక్రమాలు చేపట్టాలని, యజ్ఞ యాగాదులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో లక్ష్మణానందగిరిస్వామి, అమృతానందగిరిస్వామి, ఆత్మానందగిరి మాతాజీ, నిర్వికల్పానందగిరి స్వామి, లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ నటరాజ్‌యాదయ్య, వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయం చైర్మన్ వీరబొమ్మ రామ్మోహన్, ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, భక్తులు వీరయ్య, వెంకటయ్య, యుగందర్‌రెడ్డి, బుచ్చయ్య, కృష్ణయ్య, రవికుమార్ ఉన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న శివానందస్వామి

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య


ఇబ్రహీంపట్నం అంబేద్కర్ కూడలిలో టీఎస్‌యూటీఎఫ్ నేతల ప్రచారం

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం, పొల్కంపల్లి, ఎన్గల్‌గూడ, రాయపోల్ గ్రామాల్లో సోమవారం బడి ప్రచార జాత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మీ పిల్లలను ప్రైవేటు బడుల్లో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని, సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. అంతే కాకుండా ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తామని పేర్కొన్నారు. ఆంగ్లంలో బోధన జరుగుతుందన్నారు. ఆ సంఘం ఉపాధ్యాయులు బి.రాములయ్య, జగన్నాథశర్మ, మల్లేశ్, వై.రామకృష్ణ, సుగంద, కిరణ్‌కుమార్, ఎస్‌కే జహీర్, రవి, అరుణ, భాగ్యశ్రీ, శ్రీనివాస్, బాషయ్య, స్వాతి, మహాలక్ష్మి, నర్సింహ్మ, అజ్మత్‌ఖాన్, అశోక్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వారికోసం వ్యవసాయ శాస్త్రవేత్తలను గ్రామాలకు పంపించిందన్నారు. ఆమనగల్లు పట్టణం రైతువేదిక భవనంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నాణ్యమైన విత్తనం– రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో పదిమంది అన్నదాతలకు వరిపంట మినీ కిట్స్‌ను ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రైతుల వద్దకే శాస్త్రవేత్తలు వచ్చి.. పంటసాగుపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. వారికి వరి విత్తనాలు అందించి, సాగుచేసిన వరి విత్తనాలను వచ్చే ఏడాది ఆ గ్రామ రైతులకు ఉపయోగపడేలా ఆ శాఖ చూస్తుందని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత, వైస్ చైర్మన్ బాస్కర్‌రెడ్డి, ఏడీఏ శోభారాణి, ఏఓ శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కల్పన, ఏఈఓలు భూదేవి, గాయత్రి, మీనాక్షి, నిఖిత, కేదార్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కేశవులు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, బ్లాక కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.


రైతులకు వరి విత్తన సంచులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

స్వయం ఉపాధితో ఎదగాలి

యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే కసిరెడ్డి అన్నారు. పట్టణంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ఏర్పాటు చేసిన స్వయం ఉపాధి పథకాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్ధికి వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంపై పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కందుకూరు: మహేశ్వరం మండల పరిధి సిరిగిరిపురానికి చెందిన కుండే రాములుకు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.60 వేల చెక్కును ఎమ్మెల్యే సబితారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఆ పార్టీ యూత్ అధ్యక్షుడు శ్రీను తదితరులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బి.నరసింహ, పి.నర్సింహ, లక్ష్మారెడ్డి, సీహెచ్ రమేష్, కె.కృష్ణ, బి.సత్తయ్య, సీహెచ్ లక్ష్మయ్య, లింగం పాల్గొన్నారు.

మార్పు.. అభివృద్ధికి మలుపు


ఇబ్రహీంపట్నం: అంబేద్కర్ కూడలిలో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ రవీంద్రసాగర్

- వంద రోజుల ప్రణాళికను విజయవంతం చేద్దాం
- స్వచ్ఛతకు ప్రజలు సహకరించాలి
- మున్సిపల్ కమిషనర్లు

ఇబ్రహీంపట్నం: మున్సిపాలిటీల అభివృద్ధే లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ అన్నారు. 'ఒక మార్పు– అభివృద్ధికి మలుపు' అని.. వందరోజుల ప్రణాళికను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ నెల 2 నుంచి సెప్టెంబర్ 10 వరకు నిర్వహించే వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంపై సోమవారం అవగాహన ర్యాలీని ఇబ్రహీంపట్నంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం, ప్లాస్టిక్ సంచులను వేయవద్దని, స్వచ్ఛతకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం అంబేడ్కర్ కూడలిలో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.


తుర్కయంజాల్: జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న కమిషనర్ అమరేందర్‌రెడ్డి

సీజనల్ వ్యాధులపై అవగాహన

తుర్కయంజాల్: వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేద్దామని మున్సిపల్ కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కయంజాల్ చౌరస్తా నుంచి మాసబ్ చెరువు కట్టపై బుద్ధ విగ్రహం వరకు మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. 100 రోజుల వ్యవధిలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, శానిటేషన్ సిబ్బందికి హెల్త్ క్యాంపులు, సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన, ప్లాస్టిక్ నియంత్రణ, రెవెన్యూ రాబడి పెంచుకోవడం, వీధి కుక్కల నియంత్రణ, వనమహోత్సవం కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈ భిక్షపతి, మాజీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూపురేఖలు మారిపోతాయి

ఇబ్రహీంపట్నం రూరల్: వంద రోజుల కార్యాచరణ ప్రణాళికతో ఆదిబట్ల మున్సిపాలిటీ రూపురేఖలు మారిపోతాయని కమిషనర్ ఎస్.బాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సిబ్బంది, ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పురపాలికలో రోజుకో కార్యక్రమం నిర్వహించి, ప్రజలను చైతన్య పరుస్తామని తెలిపారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విధీ దీపాల నిర్వహణపై దృష్టి సారిస్తామని, శానిటేషన్ సిబ్బందికి ఆరోగ్య శిబిరాలు, సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తామన్నారు. రెవెన్యూ రాబడి పెంచుకునేందుకు కృషి చేస్తామన్నారు. విధి కుక్కలు, కోతుల బెడద లేకుండా చేస్తామన్నారు. డీఈ స్వర్ణకుమార్, మేనేజర్ రమేష్, పుర అధికారులు గోపాల్, స్వప్న, భాస్కర్, కుమార్, హనుమంతు, శ్రీశైలం, సాయికృష్ణ, రమేష్, సురేష్ పాల్గొన్నారు.